
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.6, కనిష్ఠం 21.2
ఆదిలాబాద్ జిల్లా వార్తలు
3
ఆదివారం 8 డిసెంబరు 2024





● బోరజ్ మండలంలో కార్యాలయ భవనాలను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి, అధికారులు

జిల్లాలో.. మండలాలు 21

రాష్ట్ర ప్రభుత్వం తాజాగా.. జిల్లాలో మూడు కొత్త మండలాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా సాత్నాల, బోరజ్, సోనాల మూడు కొత్త మండలాల ఏర్పాటుకు ప్రత్యేక జీవోను జారీ చేసింది. ఇప్పటికే మండలాల వారీగా గ్రామాలను గుర్తించిన అధికారులు కొత్త మండలాల ఏర్పాటుకు అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నారు. అయితే గత ఆరేళ్ల క్రితం ఏర్పాటు చేసిన కొత్త మండలాల్లో ఇప్పటి వరకు కనీస వసతులను కల్పించక పోవడంతో పాలన అస్తవ్యస్తంగా మారింది.



● కొత్త మండలంగా ఏర్పాటు చేయనున్న సాత్నాల



● కొత్త మండలంగా ఏర్పాటయ్యే బోరజ్



» జిల్లాలో 21కి చేరిన మండలాల సంఖ్య » కొత్త మండలాలుగా సాత్నాల, బోరజ్, సోనాల » ప్రత్యేక జీవో జారీ చేసిన ప్రభుత్వం » స్థానికంగా ప్రభుత్వ కార్యాలయ భవనాల కోసం అధికారుల అన్వేషణ » రాజకీయ పదవులపై ఆశల్లో నేతలు

ఆదిలాబాద్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పాలనా సౌలభ్యం కోసం మరో మూడు కొత్త మండలాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీంతో జిల్లాలో మండలాల సంఖ్య 18 నుంచి 21కి చేరింది. త్వరలోనే కొత్త మండలాల్లో పాలనను ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాం లో గాదిగూడ, సిరికొండ, మావల, భీంపూర్, ఆదిలాబాద్ అర్బన్ ఐదు కొత్త మండలాలను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత మరిన్ని మండలాల కోసం స్థానిక ప్రజల నుంచి డిమాండ్లు వచ్చాయి. దీంతో బోథ్ మండలంలో సోనాల, జైనథ్ మండలంలో బోరజ్, సాత్నాల మండలాలను ఏర్పాటు చేసేందుకు గతంలోనే ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అయితే ఎన్నికల కోడ్ రావడంతో ఈ ప్రక్రియ అర్ధాంతరంగానే నిలిచిపోయిం ది. తాజాగా ప్రభుత్వం సాత్నాల, బోరజ్, సోనాల మూడు కొత్త మండలాల ఏర్పాటుకు ప్రత్యేక జీవోను జారీ చేసింది. ఇప్పటికే మండలాల వారీగా గ్రామాలను గుర్తించిన అధికారులు కొత్త మండలాల ఏర్పాటుకు అవసరమైన ఏర్పా ట్లను చేస్తున్నారు. అయితే గత ఆరేళ్ల క్రితం ఏర్పాటు చేసిన కొత్త మండలాల్లో ఇప్పటి వరకు కనీస వ సతులను కల్పించక పోవడంతో పాలన అస్తవ్యస్తంగా మారింది. కొత్త మండలమన్న సంబరమే తప్ప.. మళ్లీ పాత సమస్యలే ఎదురవుతున్నాయంటూ స్థానికులు వాపోతున్నారు. హడావుడిగా.. ఆఘమేఘాల మీద మండలాలను ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం దానసుగుణంగా చర్యలు చేపట్టక పోవడంతో కష్టాలు తప్పడం లేదంటున్నారు. పూర్తి స్థాయిలో అధికారుల నియామకం, అన్ని శాఖల కార్యాలయాలను ఏర్పాటు చేస్తేనే మండల పాలన మరింతగా మెరుగుపడే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.


సర్దుకు పోవాల్సిందేనా?

కొత్త మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. బోరజ్, సాత్నాల, సోనాలలో ఎక్కడ అవసరం మేరకు భవన సముదాయాలు అందుబాటులో కనిపించడం లేదు. దీంతో అధికారులు ఉన్న దాంట్లో సర్దుకుపోయే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం సాత్నాల మండలంలో ఉన్న ఇరిగేషన్ భవనాలు, మత్స్య శాఖ నిర్మించిన భవనాలను అధికారులు పరిశీలిస్తున్నారు. అలాగే బోరజ్ మండలంలో గ్రామ పంచాయతీ భవనంతో పాటు స్కూల్ అదనపు గదులు మరో పాత భవనం, సోనాల మండలంలో హాస్టల్స్ భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలను పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేనిచోట ప్రైవేట్ భవనాలను అద్దెకు తీసుకునేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కానీ గతంలో ఏర్పా టు చేసిన కొత్త మండలాల్లోనే అద్దె భవనాలకు సక్రమంగా అద్దెలు చెల్లింపులు జరుగక పోవడంతో ఇబ్బందులు తప్ప డం అధికారుల పై ఒత్తిళ్లు పెరిగిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితులతో ప్రైవేట్ యజమానులు ప్రభుత్వానికి అద్దె భవనాలను ఇచ్చేందుకు అంతగా ఆసక్తి చూపడం లేదని తెలుస్తుంది. అక్కడక్కడ ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉన్న శిథిలావస్థకు చేరుకుని కనిపిస్తున్నాయి. మరమ్మతులు చేస్తే కానీ అందుబాటులోకి వచ్చే అవకాశం లేదంటున్నారు.

మూడు మండలాలు 46 గ్రామాలు

జిల్లాలో అతిపెద్ద మండలంగా పేరున్న జైనథ్ మండలంలో మరో రెండు కొత్త మండలాల ఏర్పాటుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. అలాగే నియోజకవర్గ కేంద్రమైన బోథ్ మండలంలో సోనాల కేంద్రంగా కొత్త మండలాన్ని

(తరువాయి 4వ పేజీలో...)



బాలికల వైద్యానికి రూ.28 లక్షల ఖర్చు

● ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్త వెల్లడి

ఉట్నూర్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని వాంకిడి ఆశ్రమ పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థుల వైద్యానికి రూ.28లక్షలు ఖర్చు చేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. వాంకిడిలో అస్వస్థతకు గురి అయిన విద్యార్థులకు సంబంధిత విషయాలను పేర్కొన్నారు. ఆశ్రమం ఉన్నత పాఠశాలలో వాంకిడిలోని అస్వస్థతకు గురైన విద్యార్థులకు ఆసిఫాబాద్, మంచిర్యాల్, హైదరాబాద్‌లో గల ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం అందించడం జరిగిందని, ఇట్టి వైద్యానికి రూ.28లక్షలు గిరిజన సంక్షేమ శాఖ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ద్వారా ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ పాఠశాలకు చెందిన కుమారి శైలజని మంచిర్యాల్, హైదరాబాద్‌లోని ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించడం జరిగిందన్నారు. ఈ చికిత్సకు మంచిర్యాలలో రూ.3లక్షలు, హైదరాబాద్‌లో రూ.10 లక్షలు ఖర్చు చేయడం జరిగిన కానీ, విద్యార్థిని శైలజ మరణించడం బాధాకరమన్నారు. మృతి చెందిన విద్యార్థిని శైలజ అంత్యక్రియల సమయంలో రూ.లక్ష ఐటీడీఏ ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఒక ఇందిరమ్మ ఇళ్లు, ఒక ఉద్యోగం, 2లక్షలు త్వరలో ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని ఐటీడీఏ పీవో పేర్కొన్నారు.



ప్రశంస పత్రాలను అందుకుంటున్న విద్యార్థినులు

జిల్లాస్థాయిలో మెరిసిన విద్యార్థినులు

ఇచ్చోడ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని విద్యాలయ పాఠశాలకు చెందిన విద్యార్థినులు అనుష్క, కావేరిలు శనివారం జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులను గెలుపొందారు. జిల్లాస్థాయి రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శన 2024-25, జాతీయ ఇన్‌స్పైర్ అవార్డుల ప్రదర్శన 2023-24లో రవాణా, కమ్యూనికేషన్ విభాగంలో ఇచ్చోడకు చెందిన విద్యార్థినిలు జిల్లా విద్యాధికారి ప్రణీత చేతుల మీదుగా బహుమతితో పాటు ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మార శ్యామ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రమోద్, గైడ్ టీచర్ రాజేష్, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణం కల్పించేలా విధులు

● జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం ● ఘనంగా పోలీసు విజయోత్సవాలు ● పాల్గొన్న కలెక్టర్, రెండో బెటాలియన్ కమాండెంట్



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం



కవాతు చేస్తున్న పోలీసులు

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): జిల్లాలో శాంతియుత వాతావరణం కల్పించేలా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ గౌస్ ఆలం తెలిపారు. ప్రజాపాలన ప్రారంభమై ఏడాది పూర్తి సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఏఆర్ హెడ్‌క్వార్టర్‌లో పోలీసు వ్యవస్థలో విధంగాల్లో స్టాల్స్, సైబర్ నేరాలపై రూపొందించిన పోస్టర్లతోపాటు దొంగతనాల నివారణపై తయారు చేసిన సీడీని కలెక్టర్ రాజర్షిషా, రెండవ బెటాలియన్ కమాండెంట్ నితికాపంత్, డీఎఫ్‌వో ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డితో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా పోలీసుల జాగిలాలు అతిథులకు గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీసులు జాగిలాలు బాంబు, ఇతర వాటిని ఎలా గుర్తిస్తాయో వాటిని చూపించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, శిక్షణ కలెక్టర్ అభిగ్యాన్ మాలవీయ, ఏఎస్పీ సురేందర్ రావ్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, జీవన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



పాల్గొన్న విద్యార్థులు



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా

సైనికుల త్యాగాలను స్మరించుకుందాం

● సాయుధ దళాల పతాక దినోత్సవంలో కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన సైనికుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. జిల్లా కేంద్రంలో సైనికుల త్యాగాలకు గుర్తుగా సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తొలి విరాళంతో పతాక నిధి సేకరణను ప్రారంభించారు. అనంతరం రక్షణలో వీరమరణం పొందిన సైనికుల తల్లులను సత్కరించారు. ఇందులో భాగంగా వివిధ కారణాలతో మరణించిన సైనికుల కుటుంబ సభ్యులకు రూ.3 లక్షల చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన సైనికుల కుటుంబాలకు ఆర్థికంగా సహకరించేందుకు సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ప్రజలు, ప్రజలు కూడా దేశంతోపాటు ప్రజల రక్షణ కోసం వీరమరణం పొందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విరాళాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖాధికారి వెంకటేశ్వరరావ్, మాజీ సైనికుల సంక్షేమ సంఘ అధ్యక్షులు శంకర్‌దాస్, జనరల్ కార్యదర్శి దేవన్న, అభయ్ కుమార్, ఎన్‌సీసీ కెడెట్లు, తదితరులు పాల్గొన్నారు.



బోథ్‌లోని ఎస్టీ బాలుర వసతి గృహంలో స్టోర్ రూమ్‌లోని వంట సామగ్రిని పరిశీలిస్తున్న డిప్యూటీ డైరెక్టర్

ఎస్టీ బాలుర వసతి గృహం తనిఖీ

బోథ్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): బోథ్ మండల కేంద్రంలోని ఎస్టీ బాలల వసతి గృహాన్ని ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ వసంతరావు శనివారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా హాస్టల్‌లో వినియోగిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. అయితే హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ అవుతుండటంతో ముందు జాగ్రత్తగా ఈ తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల కోసం వండుతున్న వంట సామగ్రిలో వినియోగిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. అంతేగాక భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. అంతేకాక హాస్టల్‌లోని రికార్డులను పరిశీలించి సరైన నిర్వహణ లేదని వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తపరిచారు. అనంతరం పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థుల హాజరు తక్కువగా ఉండటం వల్ల అసహనం వ్యక్తం చేశారు.

నవోదయ విద్యాలయాల ఏర్పాటులో ఉమ్మడి జిల్లాకు మొండిచేయి

● రాష్ట్రానికి కొత్తగా 7 నవోదయ విద్యాలయాల మంజూరు
● కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ నిర్ణయం
● ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు దక్కని చోటు ● బీజేపీకి చెందిన ఎంపీ, నలుగురు ఎమ్మెల్యేలున్నా.. దక్కని ఫలితం

5లో

పాలనలో కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు తేడా లేదు



బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల శంకర్, బీజేపీ నాయకులు

● ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఏడాది పాలనలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎలాంటి తేడా లేదని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. శనివారం ఎస్టీయూ భవనం వద్ద కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై చార్జ్‌షీట్‌ను విడుదల చేశారు. అనంతరం అక్కడి నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కాంగ్రెస్ వైఫల్యాలపై నినాదాలు చేస్తూ సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి రాక ముందుకు కాంగ్రెస్ అనేక హామీలను ఇచ్చిందని, వచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా అమలు చేయలేదని ఆరోపించారు. రైతులకు రుణ మాఫీ, రైతుబంధు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, పింఛన్ తదితర వాటిని గాలికి వదిలేసిందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల హయాంలో రూ.7లక్షల కోట్ల అప్పులుంటే కాంగ్రెస్ ఏడాది పాలనలో రూ. లక్షా 20వేల కోట్ల అప్పులు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, పార్టీ నాయకులు ఆదినాథ్, ఎగ్రాల నగేష్, ముకుంద్, దినేష్ మటోలియ, రఘుపతి, ధోని జ్యోతి, ఆకుల ప్రవీణ్, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ చేరుకున్న గోసేవ పాదయాత్ర

గో సంతతిని రక్షించుకుంటే మనల్ని మనం రక్షించుకున్నట్లేనని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. కాశ్మీర్ నుంచి కన్యకుమారి వరకు బాలకృష్ణ స్వామి గో సంరక్షణ పాదయాత్రను చేపట్టారు. కాగా శనివారం పాదయాత్ర గోపాల కృష్ణ మఠానికి రాగా ఎమ్మెల్యే, సమరసత వేదిక తెలంగాణ ప్రాంత నాయకులు అప్పాల ప్రసాద్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మఠాధిపతి యోగనంద సరస్వతి, బీజేపీ నాయకులు వేదావ్యాస్, ధర్మిక సంఘాల నాయకులు గంగ్రత్ సంతోష్, దేవన్న, విజయ్‌బాబు పాల్గొన్నారు.

సాయిలింగి ఉన్నత పాఠశాలలో అధ్వానంగా మధ్యాహ్న భోజనం



● సాయిలింగి పాఠశాలలో తినలేక పారవేసిన వెజిటబుల్ బిర్యాని

● నీళ్ల పప్పు.. వారానికి ఒక్కటే గుడ్డు
● పురుగుల పడ్డ వంకాయలు
● అధికారుల ఆకస్మిక తనిఖీల్లో బహిర్గతం

వివరాలు 4వ పేజీలో...

ఏడాది పూర్తయినా..
హామీలను నెరవేర్చని కాంగ్రెస్ : ఎంపీ నగేష్

నేరడిగొండ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంఏర్పడి యేడాది అవుతున్నా.. ఇప్పటి వరకు హామీలను నెరవేర్చలేదని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. జిల్లాలో రుణమాఫీ ఇంత వరకు కాలేదన్నారు. రైతు భరోసా ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆయన విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాకు ఏమి ఇవ్వడం లేదన్నారు. ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి మర్చిపోయారన్నారు. జిల్లాకు మంత్రి లేకపోవడం వలన నిధులు రావడం లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులతో పాటు వృద్దులకు పెన్షన్ పెంచలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఎగ్గొట్టినందుకు సంబరాలు నిర్వహిస్తున్నారా? అని ప్రశ్నించాడు. రాష్ట్రంలో ఆదిలాబాద్, వరంగల్, కొత్తగూడెం, రామగుండం, కొత్త ఎర్ పోర్టులను నిర్మించేందుకు కేంద్రం ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. ఆడపిల్లల పెళ్లి కోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తప్పక గుణపాఠం చెబుతారన్నారు. ఆయన వెంట బీజేపీ నాయకులు గాదెశంకర్, రాజురెడ్డి, కొటేశ్వర్, భీంరావ్, నవీన్, ఎం.కృష్ణ, రాజేశ్వర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణి బోర్డు డైరెక్టర్‌ను కలిసిన కమిషన్ సభ్యురాలు ఈశ్వరీబాయి

ఉట్నూర్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వన్యప్రాణుల బోర్డు సభ్యుడిగా ఇటీవల నియమితులైన ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మబొజ్జుపటేల్‌ని శనివారం రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బొజ్జుపటేల్‌కు పూలబొకె అందించి శాలువాతో సన్మానించారు. వన్యప్రాణుల సంరక్షణ కమిటీలో సభ్యులుగా అవకాశం దక్కడం సంతోషకరమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా అడవుల అభివృద్ధికి కృషి చేస్తూ వన్యప్రాణుల సంరక్షణ కోసం కృషి చేయాలని ఆమె కోరారు. ఇది ఇలా ఉండగా మండలంలోని బీర్సాయిపేట అడవి క్షేత్రాధికారి ఈర్ల అరుణ ఆధ్వర్యంలో వన్యప్రాణి విభాగం బోర్డు డైరెక్టర్‌గా నియామకమైన ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అడవులతో పాటు వన్యప్రాణులను సంరక్షించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓలు చోహాన్‌ప్రియాంక, సీతారాం, సెక్షన్ ఆఫీసర్లు, ఫారెస్టు బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

బోథ్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మనిషి దైనందిన జీవితంలో యంత్రంగా మారిపోయాడని ఫలితంగా మానసిక ప్రశాంతత లేక వివిధ రకాల వ్యాధుల బారిన పడి ఆసుపత్రి పాలవతున్నారని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని కైలాస్ టేకిడి శివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సంతు లింబాజీ మహరాజ్ చేతుల మీదుగా నిర్వహించే పంచపుండి మహా రుద్రాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో తీర్థ ప్రసాదాలు స్వీకరించి మహారాజ్ ఆశీర్వచనాలు పొందారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : ప్రతినిధి పడాల

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సమగ్ర శిక్షణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్ డిమాండ్ చేశారు. హక్కుల సాధనకు ఉద్యోగులు చేపట్టిన ఆందోళనల్లో భాగంగా రెండవ రోజు శనివారం కలెక్టర్ చౌక్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. చాయ్ పే చర్చ అంటు సీఎం రేవంత్ రెడ్డి మోసపూరిత వాగ్దానాలను ఎండగడుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగులు ధర్నాలు చేస్తే తాము అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కారిస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది దాటుతున్న ఎలాంటి చర్యలు లేవన్నారు. తమను రెగ్యులర్ చేయడంతోపాటు ఇతర సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రకాష్, పార్థసారథి, వెంకటి, నరేష్, సోమన్న, రాజన్న, కేశవ్ పాల్గొన్నారు.

క్షయ నిర్ధారణ పరీక్షలు వంద రోజుల్లో పూర్తి చేయాలి : కోవ

ఉట్నూర్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఏజెన్సీలోని జరిగిన గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాఖ అధికారుల పదిహేళ మేరకు వంద రోజుల్లో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు పూర్తి చేయాలని దంతంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోవ అనురాధా అన్నారు. శనివారం దంతనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆశాకార్యకర్తలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రతి ఆశ కార్యకర్త రోజుకు 20 ఇళ్లు తిరిగి ఇంట్లో ఎవరికైనా క్షయ వ్యాధి ఉందా అని తెలుసుకోవాలని అన్నారు. అనుమానం వచ్చిన వారికి తెమడ పరీక్షలు నిర్వహించి రిపోర్టులు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

'షాద్‌నగర్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి'

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): వెల్మ కులస్తులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకరయ్యపై చర్యలు తీసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రంగినేని మనీషా పవన్‌రావ్ డిమాండ్ చేశారు. శనివారం వన్ టౌన్‌లో షాద్‌నగర్ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలని కోరుతూ ఎస్సైకు ఫిర్యాదును అందించారు. కార్యక్రమంలో వెల్మ సంఘం అధ్యక్షులు జగన్నాథ్‌రావ్, రోకండ్ల రమేష్, ప్రభాకర్‌రావ్, భారత్, ముకుంద్‌రావ్, రాజు పాల్గొన్నారు.

ఓటరు జాబితా ప్రదర్శన

బోథ్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీలో శనివారం ఓటరు జాబితాను ప్రదర్శించారు. త్వరలో జరగబోయే గ్రామ పంచాయితీ సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బోథ్, సోనాల మండలాలకు సంబంధించిన 278 పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాను ప్రదర్శించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 12 వరకు స్వీకరించడం జరగుతుందని తెలిపారు. తుది జాబితా ఈనెల 17న ప్రదర్శిస్తామని ఎంపీడీవో వివరించారు. కార్యక్రమంలో ఎంపీఈవో జీవన్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి అంజయ్యలు ఉన్నారు.

ఆసరా పెన్షన్లు పెంచాలని ధర్నా

గుడిహత్నూర్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఆసరా పెన్షన్లు పెంచాలని పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట దివ్యాంగులు, వృద్దులు ఒంటరి మహిళలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కల్లెపెల్లి ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్‌ను రూ. 6 వేలకు పెంచుతామని, వృద్దులు, వితంతువుల పెన్షన్లు రూ. 4 వేలకు పెంచుతామంటూ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పెన్షన్‌ను పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయపాలన చేస్తుందని విమర్శించారు. ఈనెల 9నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో జీవో జారీ చేసి తొందరలోనే ఆసరా పెన్షన్లు పెంచాలని ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ పీఎస్ మండల అధ్యక్షుడు అంకుష్, బాలాజీ, కిషన్, రవి, మాధవ్, రాము, ఆసరా లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



గుడిహత్నూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఆసరా లబ్ధిదారులు



సాయిలింగి పాఠశాలలో తనిఖీ చేస్తున్న మండల ప్రత్యేక అధికారి



విద్యార్థులతో మాట్లాడుతూ..

అధ్వానంగా మధ్యాహ్న భోజనం

● సాయిలింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నీళ్ల పప్పు.. వారానికి ఒక్కటే గుడ్డు ● పురుగుల పడ్డ వంకాయలు
● అధికారుల ఆకస్మిక తనిఖీ ● మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్‌కు విన్నవించిన విద్యార్థులు

తలమడుగు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ.. కొంత మంది అధికారులు వాటిని పట్టించుకోకుండా విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. శనివారం ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం సాయిలింగిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మార్కెట్ శాఖ ఏడీ మండల ప్రత్యేక అధికారి గజానన్, తహసీల్దార్ రాజమోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో రుచికరమైన భోజనం వండకపోవడంతో విద్యార్థులు సగంకుపైగా అన్నాన్ని బయట పారేశారు. ఈ విషయాన్ని అధికారులు, ఉపాధ్యాయులను అడుగగా విద్యార్థులు ఇష్ట ప్రకారమే ఈ రోజు వెజిటబుల్ బిర్యానీ వడటం జరిగిందన్నారు. పాఠశాలలో 70మంది విద్యార్థులు ఉన్నారని, మధ్యాహ్న భోజనం వండటానికి గ్రామస్థులు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. గత ఆరు నెలలుగా మధ్యాహ్నం భోజనం కార్మికులకు బిల్లులు రాకనే రూ.30 వేలను కార్మికులకు బాకీ ఇచ్చానని ప్రధాన ఉపాధ్యాయురాలు అధికారులకు విన్నవించారు. ఉపాధ్యాయులు చెప్పే సమాచారం పాఠశాలలో తీరును పరిశీలిస్తే మరోవిధంగా ఉండటంతో అనంతరం అధికారులు విద్యార్థులను అడుగగా.. నీళ్ల పప్పు, వారానికి ఒకటే గుడ్డు పురుగుల పడ్డం వంకాయలు వండుతున్నారని విద్యార్థులు అధికారులకు విన్నవించారు. వెంటనే మండల ప్రత్యేక అధికారి మండల విద్యాధికారికి ఫోన్ చేసి, లింగి పాఠశాల సంబంధించిన విషయాన్ని చర్చించి పాఠశాలలో సక్రమంగా మెనూప్రకారం భోజనం అందించాలని సూచించారు. అనంతరం గ్రామంలో గల సాయిలింగి కస్తూర్బా గాంధీ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అక్కడ కూడా నీళ్ళ పప్పు ఉండటంతో ఇలాంటి పునరుద్దం కాకుండా చూడాలని సిబ్బందికి అధికారులు సూచించారు. బాలికల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.



బోథ్‌లో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్, ఎంపీడీవో



తలమడుగులో ప్రారంభిస్తున్న ఎంపీడీవో చంద్రశేఖర్

ఆదిలాబాద్‌లో సీఎం కప్ పోటీలు

● ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన విజయోత్సవాలు సందర్భంగా శనివారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చాందా(టీ)లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్-2024 క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీవైఎస్‌ఓ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ, అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



● టాస్ వేసి పోటీలు ప్రారంభిస్తున్న కలెక్టర్

● ఆటలతో మానసిక ఉల్లాసం

బోథ్(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో శనివారం సీఎం కప్ క్రీడా పోటీలను మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి,ఎంపీడీవో రమేష్, ఎంపీఈవో జీవన్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆటలతో మానసిక ఉల్లాసం శారీరకంగా ఎదిగే అస్కారం ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పాఠశాలలో ఆటలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి పోశెట్టి, ప్రిన్సిపాల్ సంగీత, పంచాయితీ కార్యదర్శి అంజయ్య, విద్యార్థులు, వివిధ పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

తలమడుగు(ఆంధ్రజ్యోతి): గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేం దుకు క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాకంగా ప్రారంభించిన సీఎం కప్ క్రీడా పోటీలో శనివారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈవో వెంకట్‌రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కప్ గ్రామ పంచాయతీ స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించి మండల స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆసక్తికర క్రీడాకారులందరూ క్రీడా ఉపాధ్యాయులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకట్‌రావు, పీడీ రవీంద్ర కుమార్, పంచాయితీ కార్యదర్శి గజానన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భీంపూర్: మండలంలోని పిప్పల్‌కోటిలో శనివారం జడ్పీఎస్‌ఎస్ పాఠశాలలో ఎంపీఈవో గోపాలకృష్ణ, ఎంఈవో శ్యామ్‌సుందర్‌లు సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ పోటీలను నిర్వహించనున్నారు. సీఎం కప్ గ్రామస్థాయి ఆటల పోటీలు నిర్వహించి మండల స్థాయి పోటీలకు ఎంపిక జరుగుతుందన్నారు.

జిల్లాలో టీబీ నిర్మూలనకు సహకరించాలి

● ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్

జైనథ్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లాలో టీబీవ్యాధి నిర్మూలనకు ఆయా గ్రామాలలో గల టీబీరోగులు ప్రజలు వైద్య సిబ్బందికి సహకరించాలని జిల్లా డీఎంహెచ్‌వో నరేందర్‌రాథోడ్ అన్నారు.శనివారం జైనథ్ మండల కేంద్రంలో గల రైతువేదిక సమావేశ మందిరంలో మండల వైద్య ఆరోగ్య సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎంహెచ్‌వో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నిక్షె వంద రోజుల టీబీ కాంపెన్ ప్రోగ్రాంను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. టీబీ లక్షణాలు ఉన్న రోగులను ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించడానికి మొబైల్ వాహనాన్ని ప్రారంభించారు. టీబీ ట్రీట్‌మెంట్ కోర్సు పూర్తి అయిన పేషెంట్‌లను శాలువాలతో సన్మానించారు. వంద రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమంలో టీబీ లక్షణాలు ఉన్న వ్యక్తులకు తెమడ ఎక్స్‌రే తీయడం జరుగుతుందన్నారు. ఈ వంద రోజుల టీబీ క్యాంపెన్‌కు జిల్లా ప్రజలు సహకరించాలని డీఎంహెచ్‌ఓ నరేందర్ రాథోడ్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సాధన, జిల్లా అదనపు డీఎంహెచ్‌వో గజానన్, జిల్లా మలేరియా అధికారి శ్రీధర్, జైనథ్ గిమ్మా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు నైనత, సుచల, తహసీల్దార్ శ్యాసుందర్‌లతో పాటు ఆయా గ్రామాల ఏఎన్‌ఎంలు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



జైనథ్‌లో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో నరేందర్‌రాథోడ్



మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

ఏడాది పాలనలో అభివృద్ధి శున్యం

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి శున్యమని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంవత్సరం కాలం పూర్తి కావచ్చని జిల్లా అభివృద్ధికై నిధులు మంజూరు చేయించడంలో కాంగ్రెస్ బీజేపీ నాయకులు పూర్తిగా విఫలం చెందారని కాస్త పాటు వచ్చిన నిధులను తామంటూ తాము తెచ్చామని రాజకీయ పదం గడుపుతున్నారన్నారు. తప్ప ప్రజా పాలన విషయంలో నిర్లక్ష్యం చెందుతున్నారని ఇందుకు అసమర్థ నాయకులు నిర్లక్ష్యమేనని నియోజకవర్గ రూపు రేఖలు మార్చేలా బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.కోట్లు నిధులు మంజూరయ్యాయని, తమ హయాంలో మంజూరైన పనులకు కొత్తగా కొబ్బరికాయలు కొట్టడం తప్పితే ఏడాది కిందట గెలిచిన స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమి లేదని అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా గెలిచి ఏడాది గడిచినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. తమ హయాంలో ప్రారంభమైన పనులు సైతం ముందుకు సాగడం లేదని, నిధుల కొరత తీవ్రంగా వేధిస్తోందని పేర్కొన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి, అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు నిధులు ఇప్పించలేకపోవడంతో కాంట్రాక్టర్ సామగ్రితో సహా వెళ్లిపోయాడని అన్నారు. ఇకనైనా అబద్ధపు మాటలు వీడి నియో జకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమం లో రోకండ్ల రమేష్, ఇజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, కుమ్ర రాజు, మార్శెట్టి గోవర్ధన్, బట్టు సతీష్, అప్కామ్ గంగయ్య, అశోక్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ సభను జయప్రదం చేయండి

బోథ్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఈనెల 9న ఇంద్రవెల్లిలో జరగనున్న ఆదివాసీ మహాసభను విజయవంతం చేయాలని ఆదివాసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం సోనాల మండల కేంద్రంలో ఏర్పాటైన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరు గర్జన సభ విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల కన్వీనర్ మారుతి, లక్ష్మణ్, సలహాదారులు రాయి సీడం, ఇస్రు, నాయకులు పాల్గొన్నారు.


ఇచ్చోడ(ఆంధ్రజ్యోతి): చట్టబద్దతలేని లంబాడాలు ఎస్టీలు కాదని లంబాడాల ఎస్టీ హోదాను రద్దు చేసేంతవరకు సామాజిక ఉద్యమాన్ని తీవ్రస్థాయిలో తీసుకెళ్లేందుకు రేపు చలో ఇంద్రవెల్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుడుందెబ్బ నాయకులు పేర్కొన్నారు. శనివారం మండలంలోని రాయి సెంటర్ మేడిగూడలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఈనెల 9న చలో ఇంద్రవెళ్లి కార్యక్రమంను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు కొడప నగేష్, రాయిసెంటర్ సార్‌మెడి మెస్రం శంభు, ఆదివాసీ తుడుందెబ్బ నాయకులు ఆత్రం మహేందర్, కుమ్రం కొటేశ్వర్, మాడావి భీంరావ్, కాత్లే విఠల్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సైన్స్ ఫెయిడ్ వేడుకలు

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో సైన్స్ పరిజ్ఞానం పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి పేర్కొన్నారు. ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఇన్స్పైర్ ఎగ్జిబిషన్, జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు మెమెంటోలను అందజేశారు. డీఈవో ప్రణీత అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.

విద్యుత్ మోటార్ చోరీ

బోథ్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని మర్లపల్లి గ్రామానికి చెందిన గాండ్ల కిష్టయ్య అనే రైతుకు చెందిన విద్యుత్ మోటార్ శుక్రవారం రాత్రి దొంగలు ఎత్తుకుపోయారు. అర్ధరాత్రి పూట పంటకు నీటి తడులు పెట్టేందుకు వెళ్లిన రైతు మోటార్ లేకపోవడంతో షాక్ అయ్యారు. కాగా మండలంలో గత నెలరోజుల నుంచి చిల్లర దొంగతనాలు పెరిగిపోయాయని, అధికారులు దృష్టి సారించాలని కోరారు.



● బోథ్ మండలంలో కొత్త మండలంగా ఏర్పడనున్న సాత్నాల

జిల్లాలో.. మండలాలు 21

(3వ పేజీ తరువాయి...)

ఏర్పాటు చేయనున్నారు. ఈ మూడు మండలాల పరిధిలో 46 గ్రామాలను గుర్తించారు. సోనాల మండలం లో 12 , సాత్నాల మండలంలో 17, బోరజ్ మండలంలో 17 గ్రామాలతో కొత్త మండలాలను ఏర్పాటు చేయనున్నారు. అయితే సాత్నాల మండలం పరిధిలోకి మూడు మండలాలకు చెందిన గ్రామాలు రానున్నాయి. ఆదిలాబాద్ మండలంలోని రామాయి, రాంపూర్, జంబు ల్ధరి, జైనథ్ మండలంలోని పార్డి(బి), పార్డి(కె), కంపమేడిగూడ (సి), కంపమేడిగూడ(ఆర్), మాంగూర్ల, సుందరగిరి, జామిని, మార్‌గూడ, బేల మండలంలోని సైద్‌పూర్, సాంగ్వి, దుబ్బగూడ, కారా, తోయగూడ, దౌనా గ్రామాలను కలిపి కొత్త మండలంగా సాత్నాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. అయితే గతంలో సోనాల మండలం కోసం స్థానికులు పలుమార్లు ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు చేయడంతో ప్రభుత్వం స్పందించింది. అలాగే బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా మార్చాలని గత కొన్నేళ్లగా డిమాండ్లు వస్తున్నాయి. కానీ, దీనిపై ప్రభుత్వం ఇప్పటి వరకు స్పష్టతను ఇచ్చినట్లు కనిపించడం లేదు.

మారనున్న సమీకరణలు

కొత్త మండలాల ఏర్పాటుతో ఆశావహ నేతల్లో మరిన్ని ఆశలు చిగురిస్తున్నాయి. త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు సాధించేందుకు నేతలు పక్కా ప్లాన్ చేస్తున్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను దక్కించుకునేందుకు ప్రధాన పార్టీలు వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నాయి. ఈసారి కొత్త మండలాల్లో రిజర్వేషన్లు ఎలా ఉంటాయోనన్న ఆసక్తి కనిపిస్తుంది. ఏ రిజర్వేషన్ వస్తే ఎవరిని బరిలోకి దింపాలనే ప్లాన్‌తో నేతలు ఉన్నట్లు తెలుస్తుంది. పాత మండలాల్లో సీనియర్ నేతలుగా కొనసాగుతున్న వారి నుంచి పోటీ తగ్గడంతో కొత్తగా రాజకీయాల్లోకి వచ్చే నేతలు ఈసారి భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. ఎలాగైనా ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను దక్కించుకోవాలన్న ఆసక్తితో కనిపిస్తున్నారు. రిజర్వేషన్లకు అనుగుణంగా పార్టీలు అభ్యర్థులను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. అన్ని పార్టీలు కొత్త మండలాలపై ముందుచూపుతోనే ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కొత్త మండలాలు కావడంతో ఏపార్టీకి అంతగా పట్టు ఉండదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వ పథకాలపై కళాజాతా ప్రదర్శన

గుడిహత్నూర్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొల్హారి, మన్నూర్, గుడిహత్నూర్ గ్రామాలలో ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా శనివారం ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలో మహాలక్ష్మీ పథకం, 200 యూనిట్ ఉచిత కరెంట్, వడ్డీ లేని రుణాలు యువతకు ఉద్యోగాలు, తదితర పథకాలపై ప్రజలకు కళాజాత బృందం సభ్యులు ఆట, పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాజాత టీమ్ లీడర్ ఆత్రం, గోవిందరావు, రాథోడ్ శంకర్, గోడం అశిష్, కె.నగేష్, దుర్పత, మహిళలు పాల్గొన్నారు.

తాంసికి కొత్త 108 వాహనం

తాంసి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): తాంసి మండల కేంద్రానికి కొత్తగా 108 వాహనం శనివారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ విషయాన్ని తెలుసుకున్న రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు పూజలు చేసి వాహనాన్ని ప్రారంభించారు. గత మూడు సంవత్సరాలుగా ప్రత్యేక వాహనం లేకపోవడంతో రోగులకు కొంత ఆలస్యమైంది. దీంతో పలుమార్లు గ్రామ యువకులు ఉన్నతాధికారులకు వినతిపత్రం సమర్పించడంతో ఎట్టకేలకు ప్రభుత్వం నూతనంగా 108 వాహనాన్ని మంజూరు చేసింది. ఇక 108 సేవలు కొనసాగుతాయని పలువురు పేర్కొన్నారు. ఈ వాహనాన్ని ఉంచడానికి ప్రత్యేక షెడ్డుతో పాటు సిబ్బందికి గదిని ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని హోంగార్డులకు సీఎం రేవంత్‌రెడ్డి వేతనం, అలవెన్స్ పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం హోంగార్డులు ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. హోం గార్డుల సేవలు గుర్తించి సీఎం నిర్ణయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో మరింత సమర్థవంతంగా సేవలందిస్తామని తెలిపారు. హోంగార్డు ఆర్‌ఐ రమేష్, సిబ్బంది అలీమ్, సురేందర్, నారాయణ, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించేవరకు దీక్ష'

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తామని మధ్యాహ్న భోజన కార్మికులు ప్రకటించారు. శనివారం వారి దీక్ష 7వ రోజు ఆర్డీవో కార్యాలయం ఎదుట కొనసాగింది. ఎన్నికల హామీలను అసెంబ్లీ సమావేశాల్లో నెరవేర్చేలా నిర్ణయం తీసుకోవాలన్నారు. 10 వేల వేతనం, గుర్తింపు కార్డుల జారీ, బీమా సౌకర్యం, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భూక్యా రమేష్, మొనవ్వ, రజిత, లక్ష్మీ, మానస, తదితర నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యుత్ సర్వీస్ ఛార్జీలను రైతులు సకాలంలో చెల్లించాలి

ఖానాపూర్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఖానాపూర్, కడెం మండలాల పరిధిలోని రైతులంతా తమ తమ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల సర్వీస్ ఛార్జీలను సకాలంలో చెల్లించాలని విద్యుత్ శాఖ ఏఈ రాంసింగ్ కోరారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల సర్వీస్ ఛార్జ్ సంవత్సరానికి రూ. 360 ఉంటుందన్నారు. ఈ సర్వీస్ ఛార్జీలను డిసెంబరు నెలాఖరులోపు చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

'ఆరు గ్యారంటీల పేరుతో మోసం'

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని బీజేపీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్ ఆరోపించారు. శనివారం కాంగ్రెస్ ఏడాది పాలనలో చేసిన 66 మోసాలపై గాంధీ చౌక్‌లో బహిరంగ సభ నిర్వహించారు. కే.అంజుకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన ఏఒక్క హామీ నెరవేర్చలేదని అన్నారు. రైతులకు పూర్తి రుణమాఫీ చేయలేదని, డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వలేదని పలు అంశాలపై ఆయన ధ్వజమెత్తారు. ఇందులో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, మాజీ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, నాయకులు మల్లికార్జున్ రెడ్డి, మేడిసమ్మె రాజు, అలివేలు మంగ, రాచకొండ సాగర్, ఒడిసెల అర్జున్, కౌన్సిలర్లు ఎడపల్లి నరేందర్, ఆడెపు సుధాకర్, నాయకులు పద్మాకర్, శంకరపతి, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో ముగ్గురి డిబార్

భైంసా, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలో గోపాల్‌రావ్ పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పరీక్ష కేంద్రంలో శనివారం ముగ్గురు విద్యార్థులు డిబార్ అయ్యారు. కాకతీయ యూనివర్సిటి పరిధిలోని డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో భాగంగా శనివారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్ష జరిగింది. ఇందులో పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్ కర్రోల్ల బుచ్చయ్య కాపీయింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు విద్యార్థులను పట్టుకొని డిబార్ చేశారు. సంబంధిత పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరిండెండ్ కర్రోల్ల బుచ్చయ్య ఇప్పటి వరకు మొత్తం 21 మంది కాపీరాయుళ్లను పట్టుకొని వారిలో కొంత మందిపై మాల్ ప్రాక్టీస్ మరికొంత మంది విద్యార్థులపై డిబార్ చర్యలు తీసుకున్నారు.

గోదావరిలో దూకి ఒకరి ఆత్మహత్య

బాసర, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): బాసర వద్ద గోదావరి నదిలో దూకి శనివారం ఒకరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం... తానూర్ పట్టణానికి చెందిన శివానందరావు(36) అనే వ్యక్తి అనారోగ్య సమస్యల కారణంతో నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ద్విచక్రవాహనంపై వచ్చిన మృతుడు వంతెనపైన వాహనాన్ని, చెప్పులు వదిలి నదిలో దూకాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అనుమానంతో నదిలో గజ ఈతగాళ్లతో వెతికిన పోలీసులకు మృతదేహం లభించింది. మృతుడిని తానూర్ మండల వాసిగా గుర్తించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు బాసర ఎస్సై గణేష్ తెలిపారు.

పుష్ప-2 సినిమాలో లక్ష్మణచాంద వాసి

● అలజడి సినిమాతో అరంగేట్రం

● 20 సినిమాల్లో నటన



దర్శకుడు సుకుమార్‌తో కలిసి ఉన్న వెంకటేశ్వర రాజు (ఫైల్)

లక్ష్మణచాంద, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన కర్దపండుగల వెంకటేశ్వర రాజు పుష్ప-2 సినిమాలో నటించాడు. ప్రస్తుతం ఈ సినిమా థియేటర్లలో విడుదలైన విషయం అందరికీ తెలిసిందే. అలజడి సినిమాలో విలన్ స్నేహితుడి పాత్రతో నటనను ప్రారంభించిన వెంకటేశ్వర రాజు కాటమరాయుడు, గద్దలకొండ గణేష్, తెలంగాణ దేవుడు, ఆదికే శవ, గుంటూరు కారం, స్కంధా, మహర్షి, సైరా, అఆ, మేరా భారత్ మహన్, సప్తగిరి తదితర 20 సినిమాల్లో నటించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో సముద్రాల వేణుగోపాల్ చారి ఎంపీగా కొనసాగుతున్న కాలంలో టీడీపీ మండల కన్వీనర్‌గా కొనసాగారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోనే స్థిరపడి సినిమా రంగంలో బిజీ అయ్యారు. మండలానికి చెందిన వ్యక్తి భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన పాన్ ఇండియా మూవీ అయిన టువంటి పుష్ప-2లో నటించటం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరింత రాణించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.



మహర్షి సినిమాలో మహేష్ బాబు - సాయికుమార్‌కు మధ్యలో వెంకటేశ్వర రాజు



తెలంగాణ దేవుడు సినిమాలో ఉప ముఖ్యమంత్రి పాత్రలో వెంకటేశ్వర రాజు (ఫైల్)

లోకేశ్వరంలో ఘనంగా అయ్యప్ప మహా పడి పూజ

లోకేశ్వరం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : లోకేశ్వరం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజను శనివారం ఎంతో కన్నుల పండుగగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అయ్యప్ప స్వామి మహా పడిపూజకు కన్నె స్వాములు, కత్తి స్వాములు, గదా స్వాములు, గురు స్వాములు వివిధ మండలాల నుంచి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంగరంగ వైభవంగా స్వామివారిని అలంకరించారు. ఆర్కెస్ట్రా నిర్వహించి స్వామి వారి భక్తి పాటలు ఆలపించారు. స్వామివారి భజన పాటలు పాడారు. తదనంతరం అన్న, తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి అయ్యప్ప భక్తులు, మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

అటవీ జంతువులను రక్షిద్దాం

● తెలుసుకుందాం



బోథ్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : అటవీ జంతువుల పరిరక్షణ చట్టం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మారింది. ఫలితంగా అడవి జంతువుల పరిరక్షణపై అటవీశాఖ అధికారులు మరింత కఠినంగా వ్యవహరించనున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో రైతులు తమ పంటలను రక్షించుకునేందుకు విద్యుత్ కంచెలను ఏర్పాటు చేసుకుంటూ పంటను కాపాడుకుంటున్నారు. అటవీ జంతు రక్షణ చట్టం పకడ్బందీగా అమలు చేయనుండటంతో రైతులు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు.

● పెరిగిన అడవి పందులు..

గత మూడు సంవత్సరాలుగా అడవులు పెరిగిపోవడంతో అటవీ విస్తీర్ణం సైతం పెరిగింది. దీంతో అటవీ జంతుజాలం సైతం పెరిగిందని అటవీశాఖ అధికారులు అంటున్నారు. ఓవైపు క్రూర మృగాలతో పాటు అటవీ సాధు జంతువుల సైతం పెరిగిపోతున్నాయి. దీంతో శరవేగంగా అడవి జంతువులు వృద్ధి చెందుతున్నాయి. బోత్, నేరడిగొండ, ఇచ్చోడ, బజార్హత్నూర్, మండలాల్లోని అడవులలో భారీగా జంతుజాలం ఉందని అధికారులు అంటున్నారు. దీంతో పంటలపై దాడుల అభివృద్ధి సైతం పెరిగింది.

● శరవేగంగా పందుల జనాభా

అడవులలో పందుల జనాభా శరవేగంగా పెరుగుతున్నది. ఒక ఏడాది ఒక పంది 24 పిల్లలను కంటుందని అటవీ శాఖ అధికారులు అంటున్నారు. అయితే అడవి పందుల దాడి పంటచేలపై సైతం అధికంగా ఉంది. మరోవైపు జింకలు, నీలుగాయలు పంట చేనుపై పడి ధ్వంసం చేస్తున్నాయి. దీంతో రైతు అయోమయానికి గురవుతున్నాడు. అటవీశాఖ అధికారులు పంటల రక్షణకు శాఖ పరంగా సోలార్ విద్యుత్ కంచెలను అందించాల్సిన అవసరం ఉంది. అంతేగాక అటవీ జంతువులను తరిమి వేసేందుకు ప్రత్యేకమైన శబ్దాలు చేసే తుపాకులను అందించాల్సిన అవసరం ఉంది.

● పందులను చంపితే కేసులు




గత ఏప్రిల్ నెలలో నూతనంగా అమలు చేసిన అటవీ పరిరక్షణ చట్టంలో అడవి పందిని చంపిన కేసులు పెట్టాలని ఆదేశిస్తూ చట్టం వచ్చింది. అడవుల రక్షణతో పాటు అటవీ జంతువుల రక్షణ సైతం అటవీశాఖ వారు చర్యలు తీసుకుంటారు. అయితే అడవి పంది దాడిలో నష్టం జరిగితే పరిహారం అం దుతుంది. వాటికి నష్టం చేకూర్చవద్దు. ఏవైనా అటవీ జంతువులు కనిపిస్తే అటవీ అధికారులకు సమాచారం ఇవ్వాలి.

● ప్రణయ్, అటవీ రేంజి అధికారి

కమ్మేసిన పొగమంచు

● భైంసాలో రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ● ఇబ్బందులు పడ్డ వాహన చోదకులు



బస్సు డిపోను కమ్మేసిన పొగమంచు

భైంసా, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసా ప్రాంతాన్ని శనివారం దట్టమైన పొగ మంచు కమ్మేసింది. ఉదయం 6 గంటల ప్రాంతంలో అరంభమైన పొగమంచు బెడద 8 గంటల వరకు కొనసాగింది. దీంతో రెండుగంటల పాటు జనాలు పొగ మంచుతో తంటాలు పడ్డారు. ఉదయం వేళలో వాకింగ్‌కు వెళ్లిన అనేక మంది వాకర్స్ పొగమంచు బెడదతో ఇబ్బందులు పడి ఇళ్లకు తిరిగి వెళ్లిపోయారు. దట్టమైన పొగ మంచుతో రోడ్డు కమ్ముకుపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటం కాలు కలిగాయి. హెడ్‌లైట్ వేసుకొని వాహనాలు నడపాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. బస్సు డ్రైవర్లు, ఇతర వాహనాల చోదకులు వాహనాలను నడి పేందుకుగాను అగచాట్లు పాలయ్యా రు. బస్టాండ్, బస్సు డిపోల వద్ద విధులు నిర్వహించే పోలీసులు, సెక్యూరిటి సిబ్బంది. మున్సిపల్ పారిశుధ్య కార్మి కులు, పేపర్‌బాయ్స్, కూరగాయల రైతులు, పాడి రైతులు పొగమంచుతో అవస్థల పాలయ్యారు. విద్యా సంస్థలకు వెళ్లే విద్యార్థులు వెతల పాలయ్యారు. ఉదయం 8 గంటల తదు పరి పొగమంచు బెడద క్రమక్రమంగా తగ్గ డంతో పరిస్థితి మెరుగయింది.



భైంసాలో ప్రధాన రోడ్డుమార్గంలో పొగమంచు

ప్రారంభమైన దత్త జయంతి ఉత్సవాలు



ఉత్సవాలను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

కుంటాల, డిసెంబరు, 7 : (ఆంధ్రజ్యోతి) : కుంటాల మండలంలోని కల్లూరు దత్త వెంకట సాయి మందిరంలో శనివారం దత్త జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నిర్మ ల్‌కు చెందిన లక్కిడి జగన్మోహన్ రెడ్డి ఉత్స వాలు ప్రారంభించారు. శనివారం ప్రారంభమైన ఉత్సవాలు ఈనెల 15వ తేదీ వరకు కొన సాగనున్నాయి. మొదటి రోజు విఘ్నేశ్వర పూజ, దత్త వెంకటసాయి దేవతల పూర్ణాభిషేక పూజలు, శ్రీ గురుచరిత్ర, దత్త పురాణం, శ్రీ సాయిబాబా సచ్చరిత్ర, శ్రీ గజానన్ విజయం, శ్రీపాద శ్రీవల్లభ చరితామృతం సప్తాహ పారా యణము, ఓం సాయి శ్రీసాయి జయ జయ సాయి అఖండ సాయినామ సప్తాహ సంకీర్తన కార్యక్రమాలు ప్రారంభించారు. కార్యక్రమాలకు మండలం నలుమూలల నుంచే కాకుండా పక్క మండలాలైన భైంసా, ముథోల్, లోకేశ్వరం, దిలావర్‌పూర్‌తో పాటు మహారాష్ట్ర హైదరాబాద్ నుంచి సైతం భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు. ఉత్సవాలకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. దాతల సహకారంతో ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రతిరోజు అన్న దానం ఏర్పాటు చేస్తున్నారు.



సాయి నామ సంకీర్తన చేస్తున్న భక్తులు

నవోదయ విద్యాలయాల ఎంపికలో..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు మొండిచేయి



భైంసా, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు మొండిచేయి మిగిలింది. శుక్రవారం కేంద్ర అర్థిక వ్యవహారాల కేబినేట్ కమిటీ దేశంలో 28 నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకోగా ఇందులో తెలంగాణ రాష్ట్రానికి 7 కేటాయించారు. అయితే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న నవోదయ విద్యాలయాల ఏర్పాటు జాబితాలో ఉమ్మడి జిల్లాకు చోటు దక్కలేదు.

●ఉమ్మడి జిల్లా పరిధిలో ఒకటే

ప్రస్తుతం ఉమ్మడి జిల్లా పరిధిలో కుమరంభీం జిల్లా పరిధిలోని కాగజ్‌నగర్‌లో కేంద్రంలో ఒకే ఒక నవోదయ విద్యాలయం ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తదుపరి జిల్లాల పునర్విభజన నుంచి కొత్త జిల్లాల్లో నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు డిమాండ్ వినిపించింది. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పలుమార్లు కేంద్రానికి లేఖలు రాయడంతో పాటు లోక్సభ సభ్యుల ద్వారా నేరుగా విన్నవించారు. కొత్తగా ఏర్పాటైన ప్రతి జిల్లాలోనూ ఈ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని వివిధ సందర్భాల్లో పలు మార్లు కోరింది. ఇటీవల రేవంత్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా నవోదయ విద్యాలయాల ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించింది.

● బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలున్నా దక్కని ఫలితం

కేంద్ర ప్రభుత్వం కొత్తగా రాష్ట్రంలో ఏడు నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అయితే ఉమ్మడి జిల్లాకు మాత్రం ఇందులో చోటు దక్కలేదు. ఉమ్మడి జిల్లా పరిధిలో ఆదిలాబాద్ లోక్‌సభ స్థానంతో పాటు ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్, సిర్పూర్ కాగజ్ నగర్ అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ పార్టీకి ఎంపీ, ఎమ్మెల్యేలున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు సమర్థవంతంగా కృషి చేస్తే ప్రయోజనం చేకూరేది అని ఉమ్మడి జిల్లా వాసులు భావిస్తున్నారు.

● కొత్త నవోదయల ఏర్పాటులో పలువురి ప్రభావం

రాష్ట్రంలో కొత్తగా ఏడు నవోదయ విద్యాలయాల ఏర్పాటు జరిగింది. ఇందులో అక్కడి ప్రాంతంలో గల బీజేపీకి చెందిన లోక్సభ సభ్యులతో పాటు పార్టీ ప్రతినిధుల ప్రాబల్యం, ప్రభావం మేరకు వాటి ఏర్పాటు జరిగిందనే ప్రచారం జోరుగా ఉంది. కొత్తగా మంజూరైన కేంద్రాల వివరాలు పరిశీలిస్తే సంబంధిత వివరాలు తేట తెల్లమవుతున్నాయి. కరీంనగర్ జిల్లాలో నవోదయ విద్యాలయం ఉండగా కొత్త మంజూరిలో ఉమ్మడి జిల్లా పరిధిలోని జగిత్యాల జిల్లాకు చోటు దక్కింది. మిగతా కేంద్రాల మంజూరి విషయాలను పరిశీలిస్తే నిజామాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలోని కామారెడ్డి జిల్లాలో ఉండగా తాజాగా నిజామాబాద్ జిల్లాకు కొత్త కేంద్రాన్ని మంజూరు చేశారు. ఇక ఖమ్మం జిల్లాలో ఒకటి ఉండగా అక్కడి ఉమ్మడి జిల్లా పరిధిలోని భద్రాద్రి కొత్తగూడేం జిల్లాకు , రంగారెడ్డి జిల్లాలో ఒక కేంద్రం ఉండగా అక్కడి ఉమ్మడి జిల్లా పరిధిలోని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో నాగర్‌కర్నూల్ కేంద్రంలో ఉండగా తాజాగా మహబూబ్‌నగర్ జిల్లాకు మంజూరు నవోదయ విద్యాలయాలను మంజూరు చేశారు. మెదక్ ఉమ్మడి జిల్లా పరిధిలోని సిద్దిపేటలో విద్యాలయం ఉండగా తాజాగా ఇదే ఉమ్మడి జిల్లా పరిధిలోని సంగారెడ్డి జిల్లాకు కొత్త కేంద్రం మంజూరు అయింది. నల్గొండ ఉమ్మడి జిల్లా కేంద్ర పరిధిలో ఇది వరకే కేంద్రం ఉండగా కొత్తగా ఇదే ఉమ్మడి జిల్లా పరిధిలోని సూర్యపేటకు కొత్తగా నవోదయ విద్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అక్కడి ప్రాంత బీజేపీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిదుల మాదిరిగా ఉమ్మడి జిల్లా పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు పాటుపడితే ప్రయోజనం దక్కేదని ఇక్కడి ప్రాంతవాసులు చర్చించుకుంటున్నారు.

● నవోదయ విద్యాలయాన్ని సాధించాలి

(జట్టు అశోక్, జడ్పీ మాజీ చైర్మన్)



: కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకవచ్చి ఉమ్మడి జిల్లా పరిధిలో నవోదయ విద్యాలయం సాధించేందుకు బీజేపీ ప్రజా ప్రతినిధులు పాటుపడాలి. ఇక్కడి ప్రాంత పేద, మధ్య తరగతి విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నవోదయ విద్యాలయాన్ని సాధించాలి. ఇతర ప్రాంత బీజేపీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులను ఇక్కడి కమలనాథులు ఆదర్శంగా తీసుకొని మార్గదర్శకమైన తీరుతో నవోదయ విద్యాలయ ఏర్పాటుకు కృషి చేయాలి

చాక్‌పల్లిలో దొంగ హల్‌చల్



ట్రాక్టర్ వద్దకు వెళుతున్న మహిళ



డీజిల్ తీసుకువెళ్తున్న మహిళ

నర్సాపూర్(జి), డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చాక్‌పల్లి గ్రామంలో జాతీయ రహదారికి ఆనుకొని ఇండ్ల ముందు నిలిపి ఉన్న ట్రాక్టర్ నుంచి డీజిల్ దొంగతనం చేస్తూ ఆడ దొంగ సీసీ కెమెరాకు చిక్కింది. ట్రాక్టర్ యజమానులు తెలిపిన వివరాల ప్రకారం చాక్‌పల్లి గ్రామానికి చెం దిన ముస్కు సురేష్, మ్యాదరి సుధాకర్ జాతీయ రహదా రికి ఆనుకొని ఇంటి ఎదుట మూడు రోజుల క్రితం ట్రాక్టర్లను నిలిపిఉంచినట్లు తెలిపారు. వరి కోతలు పూర్తి కావడంతో నాగళ్ళు తగిలించుకొని దుక్కులు దున్నేందుకు శనివారం ట్రాక్టర్ వద్దకు యజమానులు వెళ్లారు. ట్రాక్టర్లు స్టార్ట్ కాకపోవడంతో అనుమానం వచ్చి నర్సింహరెడ్డి ఇంటి ఎదుట ఏర్పాటు చేసిన సీసీ కెమరాల ఫుటేజీని ఓపెన్ చేసి చూడగా శుక్రవారం రాత్రి పదకొండు గంటల ముప్పై నిమిషాలకు కారులో వచ్చిన ఆడ దొంగ డీజిల్ ఎత్తుకెళ్తున్న దృశ్యం రికా ర్డు అయింది. విషయాన్ని ట్రాక్టర్ యజమానులు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై మునిగెల హన్మాండ్లుకు సమాచారం అం దించారు. రెండు ట్రాక్టర్ల నుంచి 120 లీటర్ల డీజిల్ దొంగలు ఎత్తుకెళ్ళారని వారు తెలిపారు.

భయం గుప్పిట్లో చాక్‌పల్లి గ్రామస్థులు


గతంలో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న పశువులను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్ళిన సంఘటన మరువకముందే అర్ధరాత్రి ఆడ దొంగ కారులో వచ్చి డీజిల్ దొంగతనం చేసి పోలీసులకు సవాలు విసిరింది. ఏదేమైనా ఏప్పుడు ఏ దొంగతనం జరుగుతుందో తెలియక చాక్‌పల్లి గ్రామస్థులు భయపడుతున్నారు. వరుస దొంగతనాలు, జాతీయ రహదారిపై రాత్రి వేళల్లో దర్నాలు జరగటం పోలీసులకు తలనొప్పిగా మారింది.

అలరించిన నృత్యాలు



చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన

బాసర, డిసెంబరు 7 : (ఆంధ్రజ్యోతి) : బాసర సరస్వతీ అమ్మవారి సన్నిధిలో కొత్తగా ప్రారంభించిన కళాకారుల ప్రదర్శన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతుంది. తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు వచ్చి అమ్మవారి సన్నిధిలో తమ కలను ప్రదర్శిస్తున్నారు. సకల కలల దేవత అయిన సరస్వతి అమ్మవారి సన్నిధిలో కళాప్రదర్శన అనే కార్యక్రమాన్ని దేవస్థానం ఇటీవలే ప్రారంభించారు. ఇందులో భాగంగా సమాచారం తెలుసుకున్న వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు నిత్యం బాసర వచ్చి తమ కలలతో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులను ఆకట్టుకున్నారు. శనివారం వివిధ బృందాలు కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వ హించాయి.



ఏసీ బస్సుల్లో ప్రయాణించేవారికి
10 శాతం రాయితీ : డీఎం

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ఏసీ బస్సుల్లో హైదరాబాద్ ప్రయాణించే వారికి ఈ నెల 6 నుంచి 31 వరకు ఆర్టీసీ టికెట్‌పై 10 శాతం రాయితీ కల్పిస్తున్నట్టు నిర్మల్ డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జేబీఎస్‌కు 500, హైదరాబాద్‌కు 520, ఎయిర్‌పోర్ట్‌కు 750 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు.

ప్రాణాలతో.. చెలగాటం!



మండీ చికెన్ బిర్యాని తిని అస్వస్థతకు గురై నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దృశ్యం (ఫైల్)

- జిల్లాలో పెరిగిపోతున్న ఫుడ్ పాయిజన్ కేసులు
- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పలు హోటళ్లు
- ప్రాణాలు పోతున్నా.. అధికారుల తనిఖీలు కరువు

నిర్మల్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీల్లో కల్తీ ఆహారపు విక్రయా లు యథేచ్ఛగా జరుగుతున్నాయి. దీంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కొద్ది రోజుల క్రితం పట్టణంలోని ఓ పేరెన్నిక గల హోటల్‌లో కల్తీ ఆహార విక్రయాల వ్యవహారం బట్టబయలైన సంగతి తెలిసిందే. అలాగే ఉమ్మడి జిల్లాలోని కాగజ్‌నగర్‌లో కూడా కల్తీ మండి బిర్యానీ తిని ఐదుగురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఇలా వరుసగా సంఘటనలు జరుగుతుండడానికి తనిఖీల లోప మే కారణమంటున్నారు. కాగా నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు ఖానాపూర్, భైంసాలలో పలు హోటళ్లు, రెస్టారెంట్లు కస్టమర్లకు కల్తీ ఆహారాన్ని అంటగడుతున్నాయన్న ఫిర్యాదులున్నాయి. ఇందులో భాగంగానే గత కొద్ది రోజుల క్రితం నిర్మల్‌లోని ఓ ప్రైవేటు హోటల్‌లో దాదాపు 20 మంది చికెన్ బిర్యానీలు తిని తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలవ్వగా వీరిలో నుంచి బోథ్‌కు చెందిన మహిళ పరిస్థితి విషమించి మరణించిన సంగ తి తెలిసిందే. కుళ్లిపోయిన చికెన్, మటన్‌లతో తయారు చేసిన బిర్యానీలు, ఇతర స్నాక్స్‌లను ఇక్కడి పలు హోటళ్లలో కస్టమర్లకు అంటగడుతున్నారంటున్నారు. ప్రాణాంతకమైన కలర్స్, నాణ్యత లేని వంటనూనె, కాలం చెల్లిన మసాలా దినుసులతో పాటు వారం రోజుల వరకు ఫ్రిజ్‌లో భద్రపర్చిన చికెన్, మటన్‌లను బిర్యానీలుగా, స్టార్టర్స్‌గా తయారు చేసి కస్టమర్లకు అంటగడుతున్నారంటున్నారు. ఆకర్షణీయమైన పేర్లు, ఆఫర్లతో వెలుస్తున్న హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు నాణ్యతను పక్క న పెట్టి ఇష్టానుసారంగా బిర్యానీలు విక్రయిస్తున్నారన్న విమర్శలున్నాయి. అలాగే విచ్చలవిడిగా వెలుస్తున్న తోపుడు బండ్ల పానీపూరీల అమ్మకాలు ప్రజల ఆరోగ్యాలకు ముప్పుగా మారుతున్నాయి.

బిర్యానీలో నిషేధిత రంగులు

జిల్లాలోని కొన్ని హోటల్స్ మినహా దాదాపు అన్ని హోటళ్ల యాజమాన్యాలు భోజన ప్రియుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. ముఖ్యంగా వినియోగదారులు ఆకర్షితులయ్యే విధంగా స్వీట్లు, బిర్యానీల్లో నిషేధిత రంగులను వినియోగించి జనాల ప్రాణాలను పణంగా పెడుతున్నాయి. విషపూరిత రంగులతో పాటు ప్రాణాలకు హాని కలిగించే మసాలా దినుసులు అలాగే జీర్ణకోశ వ్యాధులు, క్యాన్సర్ వ్యాధులకు కారణమయ్యే వస్తువులను వినియోగిస్తూ ప్రజలను రోగాలకు దరి చేరుస్తున్నాయి. చౌకబారు వంట నూనెలను వినియోగించి వంటలను తయారు చేస్తుండడం కూడా పరిపాటిగా మారింది. చాలా హోటళ్లలో మటన్, చికెన్ లాంటి వాటిని రోజుల తరబడి ఫ్రిజ్‌లలో భద్రపర్చి వినియోగిస్తున్నారు. ఇప్పటికే ఇలా పాత మటన్, చికెన్‌లను వినియోగిస్తూ పలు హోటల్ యజమాన్యాలు పట్టుబడినా ఆ దిశగా చర్యలు కరువవుతుండడం యాజమాన్యాలకు వరంగా మారుతుందంటున్నారు.

తనిఖీలు ఏవీ !?

కాగా హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ హోమ్‌లో సంబంధిత అధికారుల తనిఖీలు కరువవుతుండడంతో యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా కల్తీ బిర్యానీలు, స్వీట్లను కస్టమర్లకు అంటగడుతున్నాయన్న ఆరోపణలున్నాయి. ముఖ్యంగా నిర్మల్ జిల్లాకు రెగ్యూలర్ ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్ లేకపోవడం కూడా ఇక్కడి హోటల్ యజమానులకు వరంగా మారుతోంది. ప్రస్తుతం ఆసిఫాబాద్ ఫుడ్‌సేఫ్టీ అధికారి నిర్మల్ జిల్లాకు కూడా ఇన్‌చార్జీగా వ్యవహరిస్తున్నారు. రెండు జిల్లాలకు ఆఫీసర్‌గా ఉన్నందున నిర్మల్ జిల్లాలో అధికారి రెగ్యులర్‌గా తనిఖీలు చేపట్టలేకపోతున్నారంటున్నారు. దూరభారం కూడా తనిఖీలకు ఆటంకంగా మారుతుందంటున్నారు. దీనిని అలుసుగా తీసుకుంటున్న హోటల్, రెస్టారెంట్, స్వీట్‌హోమ్‌ల యజమానులు కస్టమర్లకు కల్తీ ఆహారాన్ని అంటగడుతున్నారన్న ఫిర్యాదులున్నాయి. కొద్ది రోజుల క్రితం ఇక్కడి ప్రముఖ మాల్‌లో విక్రయిస్తున్నా కాలం చెల్లిన వస్తువులను ఫుడ్‌సేఫ్టీ అధికారి పట్టుకున్న సంగతి తెలిసిందే. అడపాదడపా తనిఖీలు జరుగుతుండడంతో హోటల్ యజమానులంతా అప్రమత్తమైనా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని ఆ తరువాత మళ్లీ యదావిధిగా కల్తీ వంటకాలతో కస్టమర్ల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారంటున్నారు. ఇకనైనా నిర్మల్ జిల్లాకు రెగ్యులర్ ఫుడ్‌సేఫ్టీ అధికారిని నియమించాలని పలువురు కోరుతున్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి



మహిళలు వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్

సారంగాపూర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల రైతు వేదికలో నిర్వహించిన ప్రజాపాలన సంబరాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. దీంతో పాటు రైతులకు పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరిధాన్యాన్ని విక్రయించడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరను ప్రకటించి, రూ. 500ల బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతులు ప్రభుత్వం తయారు చేసిన విత్తనాలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం సీడ్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, బతుకమ్మ ఆటలను నిర్వహించి ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. అలాగే అడెల్లి మహా పోచమ్మ ఆలయంలో మొక్కులను మొక్కారు. దీంతో ఆలయ పూజారి శ్రీనివాస్ అమ్మవారికి హారతి ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి, సొసైటీ చైర్మ న్ ఐరా నారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు అబ్దుల్ హాది, భీమ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లోజీ నర్సయ్య, ఎంబడి రాజేశ్వర్ ఉన్నారు.

ఏడాదిలో కాంగ్రెస్ ఎంతో అభివృద్ధి చేసింది

- రాష్ట్ర మైన్స్ అండ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్



మాట్లాడుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఖానాపూర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో 10 ఏండ్లు ప్రజలు అధికారం ఇస్తే బీఆర్ఎస్ పార్టీ చేయలేని ప్రగతిని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో చేసి చూపించిందని రాష్ట్ర మైన్స్ అండ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జేకే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుతో కలిసి ఈరవత్రి అనిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రానున్న సంక్రాంతికి రైతన్న కళ్లల్లో ఆనందం చూస్తామన్నారు. రూ.రెండు లక్షలకు పైగా ఉన్న రుణాలను సైతం మాఫీచేసి రానున్న సంక్రాంతి లోపు రైతుల ఖాతాల్లో రైతుభరోసాను సైతం జమ చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురిచేసేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు వారిని నమ్మే పరి స్థితి లేదన్నారు. పార్టీ కార్యకర్తలకు నష్టం చేసే విధంగా ఎవరు ప్రవర్తించినా ఉపేక్షించేం ది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మ న్ చిన్నం సత్యం, కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ మండల అధ్యక్షులు దొనికెని దయానంద్, ఖానాపూర్, సత్తనపల్లి పీఏసీఎస్ చైర్మన్లు ఇప్ప సత్యనారాయణ రెడ్డి, ఆమంద శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ పాల్గొన్నారు.

కుండల పరిశ్రమ ఏర్పాటుకు సహకరించండి

ఖానాపూర్ : ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రానికి సమీపంలో కుండల పరిశ్రమ ఏర్పాటుచేసుకునేందుకు రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని కుమ్మరిసంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఖానాపూర్‌లో స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును కలిసి పలు డిమాండ్లపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని అసంపూర్తిగా ఉన్న కుమ్మరిసంఘ భవనం నిర్మాణం కోసం రూ.3 లక్షల నిధులను కేటాయించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తపెల్లి సురేష్, ఖానాపూర్ నాయకులు ఎల్లయ్య, రాజేశ్వర్ రాజన్న పాల్గొన్నారు.

రైతు ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రభుత్వ లక్ష్యం..

మామడ : రైతు ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు పండుగ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి అని ప్రతి రంగంలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు మాట్లాడుతూ... రాష్ట్రాన్ని గత ప్రభుత్వం లక్షల కోట్లు అప్పులు చేసిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రాష్ట్రానికి చేసింది ఏమి లేదన్నారు. కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లింగారెడ్డి, పడాల శ్రీనివాస్, ముత్యం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్

పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి



కల్లూర్ గ్రామంలో పౌర సేవా కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

కుంటాల, డిసెంబరు, 7 : (ఆంధ్రజ్యోతి) : పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. శనివారం మండలంలోని కల్లూరు, అందకూర్ గ్రామాలను ఆయన సదర్శించారు. అందకూర్ గ్రామంలో డిజిటల్ సేవా కేంద్రం, కల్లూరు గ్రామంలో పౌరసేవా కేంద్రాలను ఇటీవల రూర్బన్ నిధులతో నిర్మించగా వాటిని పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పన్నుల వసూళ్ల వేగవంతం చేయాలని, అంతేగాకుండా మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, తాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలని సూచించారు. గ్రామపంచాయతీ సిబ్బందితో మాట్లాడిన ఆయన వేతనాలు సరైన సమయంలో అందుతున్నాయా అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట ఎంపీడీవో లింబాద్రి, ఎంపీవో రహీం, స్థానికులు ఉన్నారు.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

- భైంసా మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్



వార్డు అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్

భైంసా, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): వార్డు అధికారులందరూ ప్రణాళికబద్ధమైన విధానాల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకతతో చేపట్టాలని భైంసా మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్ సూచించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక కోసం నియమించిన వార్డు అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యాప్‌ను వినియోగించాలని తెలిపారు. ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలన్నారు. లోపాలకు తావులేకుండా ఎంపిక నిర్వహించాలన్నారు. సమస్యలు ఏవైనా ఏర్పడితే అధికారులకు నివేదించి పరిష్కరించుకోవాలన్నారు.

సీఎంను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



సీఎంను కలిసిన నాయకులు

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యూత్ కాంగ్రెస్ విభాగం నాయకులు శనివారం హైదరాబాద్‌లో కలిశారు. నూతనంగా నియమితులైన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సమరసింహ రెడ్డి.. రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్ రెడ్డితో కలిసి సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యేపై ఫిర్యాదు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

బాసర, డిసెంబరు, 7 : (ఆంధ్రజ్యోతి) : వెలమ కులస్థులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ ఎమ్మె ల్యే వీర్లపల్లి శంకర్‌పై చర్యలు తీసుకోవాలని శనివారం బాసర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు అయింది. బాసర గ్రామంలో వెలమ కులస్తులు సమావేశమై ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కుల పెద్దలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. బాధ్యతాయుత పదవిలో ఓ వర్గం ప్రజలను దూషించడం, బెదిరించడం సిగ్గు చేటని అన్నారు. మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడిన ఎమ్మెల్యే శంకర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు తీసుకున్నామని ఎస్ఐ గణేష్ తెలిపారు.

నిర్మల్‌అర్బన్ : వెలమ సామాజిక వర్గాన్ని అసభ్య పదజాలంతో దూషించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా వెలమ సంఘం నాయకులు శనివారం నిర్మల్ జిల్లా ఎస్పీ కార్యాలయంతో పాటు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధ్యతాయుత ఎమ్మెల్యే పదవిలో ఉండి వెలమ కులస్తుల అంతు చూస్తానని బెదిరించడం, అసభ్య పదజాలంతో దూషించి మనోభావాలను గాయపరిచారని, ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకు ముందు పట్టణంలోని వెలమ సంఘ భవనంలో సమావేశమైన వెలమ కులస్తులు అక్కడి నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా బయలుదేరారు. ర్యాలీలో దాదాపు 100 మందికి పైగా పాల్గొని ఎమ్మెల్యే శంకర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెలమ సంగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాస్కర్ రావు, తిరుమల్ రావు, కోశాధికారి చంద్రశేఖర్ రావు, తదితరులతో పాటు సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి

నిర్మల్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలను అందించాలన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని ఆయన అన్నారు. లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు.

ప్రారంభమైన 'సీఎం కప్' పోటీలు

లోకేశ్వరం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా సీఎం చాంపియన్ కప్ 2024కు సంబంధించి ఆటల పోటీలు లోకేశ్వరం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా క్రీడాకారులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్ తదితర క్రీడలు ఆడించారు. ఈ క్రీడలు గ్రామస్థాయిలో రెండు రోజులు కొనసాగుతాయన్నారు. ఇందులో గెలుపొందిన క్రీడాకారులు మండల స్థాయిలో మంగళవారం, బుధవారం ఆడుతారన్నారు. శనివారం జరిగిన క్రీడల్లో గ్రామాల్లోని విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, లోకేశ్వరం మండల పంచాయతీ సెక్రటరీ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ పోటీల ఏర్పాట్ల పరిశీలన

నిర్మల్ కల్చరల్ : నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 10 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న సీఎం కప్ పోటీల ఏర్పాట్లను శనివారం మున్సిపల్ అధికారులు పరిశీలించారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంను కమిషనర్ ఖమర్ అహ్మద్, డీఈ హరిభువన్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవిదాస్ పీడీ భూమన్న సందర్శించి ఏర్పాట్లపై చర్చించారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

జాతీయస్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలకు ప్రోత్సాహం

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయిలో విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలకు మంచి ప్రోత్సాహం లభిస్తుందని గౌహతి ఐఐటీ ప్రొఫెసర్ పెంటు హతి అన్నారు. నిర్మల్‌లో శనివారం వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ... వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో భావిశాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు దోహదం చేస్తాయన్నారు. చదువుతో పాటు విజ్ఞానం పెంపొందించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, డీఈవో రామారావు, విద్యాశాఖ అధికా రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

వడ్డెరుల సంఘ భవనానికి స్థలం కేటాయించాలని వినతి

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలో వడ్డెరుల సంఘానికి స్థలం కేటాయించాలని శనివారం మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్‌ను నాయకులు కోరారు. పురపాలక సంఘ కార్యాలయంలో ఆత్మగౌరవ ట్రస్ట్ వైస్ చైర్మన్ అంతయ్య, నిజామాబాద్, నిర్మల్ డైరెక్టర్లు శివభూపతి, వెంకట్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేశారు.